## క్లుప్తంగా

### రిజర్వేషన్ అమలు తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి



వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

భానుపురి(సూర్యాపేట): స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు పరిచిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తన్నీరు రాంప్రభు కోరారు. శుక్రవారం ఈ మేరకు సూర్యాపేటలోని కలెక్టరేట్‌లో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌కు వినతి పత్రం అందించి మాట్లాడారు. రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వం ఆమోదించేలా ప్రధానమంత్రిపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శి వంగరి బ్రహ్మం, జిల్లా నాయకులు ముద్దంగుల యాదగిరి పాల్గొన్నారు.

### ఉద్యాన పంటల సాగుతో అధిక ఆదాయం

ఆత్మకూర్ (ఎస్) : ఉద్యాన పంటలను సాగు చేసి రైతులు అధిక ఆదాయం పొందవచ్చని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ అధికారి తీగల నాగయ్య అన్నారు. శుక్రవారం ఆత్మకూర్ (ఎస్) మండలం ఏపూరు రైతు వేదికలో ఉద్యాన పంటల సాగుపై రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. రైతులు సాంకేతిక నైపుణ్యాన్ని వినియోగించుకొని నూతన పంటలను సాగు చేయాలన్నారు. సదస్సులో ప్రాంతీయ ఉద్యాన అధికారిని కట్ట స్వాతి, ఏఓ దివ్య, ఏఈఓ శివమూర్తి, పతంజలి ఆయిల్ పామ్ జూనియర్ మేనేజర్, శశి కుమార్, క్షేత్ర సహాయకులు యానాల సుధాకర్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



హైదరాబాద్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌తో బోయలపల్లి రేఖ

అర్వపల్లి : ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి పథకాలను మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృత ప్రచారం చేయాలని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్ సూచించారు. శుక్రవారం హైదరాబాద్‌లో మహేష్‌కుమార్‌గౌడ్‌ను తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు బోయలపల్లి రేఖ కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన ఆమెతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పటిష్టానికై మహిళా కాంగ్రెస్ చేపట్టాల్సిన చర్యలపై వివరించారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని బలోపేతం చేయడానికి పలు సూచనలు చేశారు.

### సమ్మె నోటీస్ అందజేత

పెన్‌పహాడ్ : జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్, వర్కర్స్ యూనియన్ నాయకుడు శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రావుకు సమ్మె నోటీసు అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్‌లు ఉపేందర్, విజయ్, నాగయ్య పాల్గొన్నారు.

### ఎస్‌బీఐ యూనియన్ డే



అర్వపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రంలో పండ్లు పంపిణీ చేస్తున్న యూనియన్ నాయకులు

అర్వపల్లి : భారతీయ స్టేట్ బ్యాంక్ యూనియన్ డే సందర్భంగా జాజిరెడ్డిగూడెం ఎస్‌బీఐ శాఖ ఉద్యోగులు శుక్రవారం అర్వపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు అరటిపండ్లు పంపిణీ చేసి వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టారు. యూనియన్ డే సందర్భంగా ఏటా పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో బ్యాంక్ క్యాష్ ఇన్‌చార్జ్ వెంకన్న, క్యాషియర్ పృథ్వీరాజ్, సిబ్బంది గణేష్‌రాజు, సుధీర్, మధు, వెంకటేష్, అంగన్‌వాడీ టీచర్లు నవనీత, సునంద, ఆయాలు పాల్గొన్నారు.

### జాగ్రత్తలు తీసుకోవాలి

అర్వపల్లి: డయేరియా బారిన పడకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంఈఓ, ప్రత్యేక అధికారి బి.బాలునాయక్ కోరారు. కుంచమర్తి గ్రామంలో శుక్రవారం డయేరియా వ్యాధి(ఐడీసీఎఫ్)పై ప్రజలకు అవగాహన కల్పించారు. కొన్ని ఇళ్లకు వెళ్లి ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు, జింక్ మాత్రలు పంపిణీ చేశారు. పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి నగేష్‌నాయక్, సీహెచ్‌ఓ బిచ్చునాయక్, కార్యదర్శి రవీందర్‌రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ కె.నాగరాణి, ఉగ్గం లింగరాజు, ఆశా కార్యకర్త పగిళ్ల విజయ, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ట్రాక్టర్లకు జీపీఎస్

- ప్రైవేట్ పనులకు వినియోగించకుండా చర్యలు



జీపీఎస్‌ను అమర్చేందుకు తీసుకువచ్చిన గ్రామపంచాయతీ ట్రాక్టర్లు



ట్రాక్టర్‌కు జీపీఎస్ పరికరం అమర్చుతున్న సిబ్బంది

ఆత్మకూర్ (ఎస్) : గ్రామపంచాయతీలలో ట్రాక్టర్ల దుర్వినియోగాన్ని, దుబారా ఖర్చులను తగ్గించేందుకు ప్రభుత్వం జీపీఎస్‌ను అమలు చేస్తోంది. అందులో భాగంగా ప్రతి గ్రామపంచాయతీ ట్రాక్టర్‌కు జీపీఎస్ పరికరాలను అమర్చుతున్నారు. గ్రామాలలో ప్రభుత్వం అందించిన ట్రాక్టర్లను పారిశుద్ధ్య కార్యక్రమాలకు, నర్సరీలు, రోడ్ల వెంట మొక్కలకు నీళ్లు పోయడానికి వాటర్ ట్యాంక్ నిర్వహణకు, డంపింగ్ యార్డు వద్దకు చెత్తను తరలించేందుకు వినియోగించుకోవాలి. అందులో భాగంగా ఆత్మకూర్ మండలవ్యాప్తంగా మొత్తం 30 గ్రామపంచాయతీలకు గాను 30 ట్రాక్టర్లను గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో నడిపిస్తున్నారు. అయితే కొన్ని గ్రామ పంచాయతీలలో కొందరు వ్యక్తులు ట్రాక్టర్లను తమ వ్యక్తిగత పనులకు వినియోగించుకుంటూ దుర్వినియోగం చేస్తున్నారు. దీనిని కట్టడి చేయడానికి తెలంగాణ ప్రభుత్వం ట్రాక్టర్లకు జీపీఎస్ సిస్టం అమర్చుతోంది. దీంతో ట్రాక్టర్ పని విధానంతోపాటు ఎక్కడ ఉన్నది, ఎందుకు వెళ్తుంది అనే సమాచారం గ్రామపంచాయతీ కార్యదర్శులకు తెలిసిపోతుంది. నిర్వహణ కూడా సులభం అవుతుందని అధికారులు అంటున్నారు.

**ప్రభుత్వ ఆదేశాల మేరకు..**



గ్రామపంచాయతీ ట్రాక్టర్లకు జీపీఎస్ సిస్టం అమర్చాలని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. అందులో భాగంగా మండలంలోని గ్రామ పంచాయతీ ట్రాక్టర్లకు జీపీఎస్ పరికరాలను అమర్చుతున్నాం. జీపీఎస్‌తో ట్రాక్టర్ల దుర్వియోగం తగ్గుతుంది.

– జీసు రాజేష్, ఎంపీఓ

## యోగాతో ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చు



సూర్యాపేట : భానుపురి ఉన్నత యోగా మండలి ఆధ్వర్యంలో యోగా చేస్తున్న సాధకులు

సూర్యాపేట : ప్రతిరోజూ యోగా చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని భానుపురి ఉన్నత యోగా మండలి నిర్వాహకుడు దేవరశెట్టి వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని పట్టణంలో యోగా సాధకులతో కలిసి యోగా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్నో ప్రయోజనాలు ఉండే ఈ యోగాను ప్రతి ఒక్కరూ తమ దినచర్యలలో భాగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు యోగా సాధకులు పాల్గొన్నారు.

నాగారం : యోగాతో ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చని ఎంఈఓ డాక్టర్ బొమ్మగాని హర్షవర్ధన్ అన్నారు. శనివారం నిర్వహించే అంతర్జాయతీ యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యసిబ్బందితో యోగా సాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిత్యం యోగా చేయడం వల్ల శారీరక రుగ్మతలు తొలగి, మానసిక ప్రశాంతత చేకూరుతుందని అన్నారు. మానసిక ఒత్తిడిని జయించడానికి, ప్రశాంత జీవనం గడపడానికి యోగా ఎంతో తోడ్పడుతుందని తెలిపారు. మానసిక ప్రశాంతత, ఆరోగ్య పరంగా అన్ని విధాలుగా ఉపయోగపడుతుందన్నారు. శనివారం నిర్వహించే యోగా డే సందర్భంగా ఆశ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది ప్రతి గ్రామంలో ప్రజలకు యోగాపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన డాక్టర్లు ప్రణవి, శ్రావణ్‌కుమార్, నజియా, సరస్వతి, సీహెచ్‌ఓ మాలోతు బిచ్చు నాయక్, హెచ్‌ఈ విమల, పీహెచ్‌ఎన్ అరుణకుమారి, సూపర్ వైజర్ రామచంద్రు, వైద్య సిబ్బంది సుజాత, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ప్రధానోపాధ్యాయుడు జమాల్ షరీఫ్ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండల పరిధిలోని లింగాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో యోగా సాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. యోగా, ధ్యానంతో అనారోగ్య సమస్యల నుంచి బయటపడొచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సైదానాయక్, రవిబాబు, ఖాసీం, మంజూర్, మాధురి, భవాని తదితరులు పాల్గొన్నారు.



నాగారం పీహెచ్‌సీలో..



పెన్‌పహాడ్ : లింగాల జెడ్పీ ఉన్నత పాఠశాలలో..

### ఆ పాఠశాలలో నిత్యం యోగాసనాలు



అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం పీఎస్‌లో యోగాసనాలు చేయిస్తున్న హెచ్‌ఎం

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో పిల్లలతో యోగ, ధ్యానం చేయిస్తున్నారు. గతంలో ఈ పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయుడు, యోగా మాస్టర్ డాక్టర్ పగిళ్ల సైదులు ఎంతో కాలం పిల్లలచే యోగా, ధ్యానం చేయించి ప్రత్యేక క్లాసు కూడా తీసుకున్నారు. అయితే ఆయన పదోన్నతిపై వెళ్లినప్పటికీ హెచ్‌ఎం ఇందిరతోపాటు ఉపాధ్యాయులు ఆ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. ఉదయం లేదా సాయంత్రం వేళలో పిల్లలచే యోగా, ధ్యానం చేయిస్తున్నారు.

**ఉచిత ధ్యాన శిక్షణ కేంద్రం ఏర్పాటు..**

అర్వపల్లిలో సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ, శ్రీరామచంద్రమిషన్‌ల ఆధ్వర్యంలో ఉచిత ధ్యాన శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కేంద్రంలో ప్రతి ఆదివారం ఉదయం ఉచిత ధ్యాన, యోగా శిక్షణ కార్యక్రమాన్ని ప్రశిక్షకులు నిర్వహిస్తున్నారు. స్థానికులతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు ఇక్కడికి వచ్చి శిక్షణ పొందుతున్నారు. ఈ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ప్రశిక్షకులు ఎస్. గోవర్ధనగిరి, ఎం. వెంకటరంగారావు కోరుతున్నారు.

## విద్యాసంస్థల్లో అధిక ఫీజులు నియంత్రించాలి

సూర్యాపేట అర్బన్ : ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలలో అధిక ఫీజులు నియంత్రించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగరాజు అన్నారు. శుక్రవారం పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి అధ్యక్షతన పట్టణంలోని చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన జిల్లా కార్యవర్గ సమావేశంలో మాట్లాడారు. ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకువచ్చి పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. పట్టణంలోని బీబీగూడెంలో శ్రీచైతన్య సీబీఎస్‌ఈ, నెమ్మికల్‌లో శ్రీవిదాత్రి వరల్డ్ స్కూల్‌లను పర్మిషన్ లేకుండా నడుపుతున్నారని ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా డీఈఓ పట్టించుకోవడం లేదని, ఇలానే కాలయాపన చేస్తే ఉద్యమానికి వెనకాడమని అన్నారు. పట్టణంలో విచ్చలవిడిగా విద్యాసంస్థలు వెలుస్తున్నాయని అన్నారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి చందర్‌రావు, డివిజన్ ప్రధాన కార్యదర్శి పిడమర్తి భరత్, ప్రవీణ్, మహేష్, నవీన్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలగిరి బడిలో కొత్తగా 156 అడ్మిషన్లు



తిరుమలగిరి ప్రభుత్వ పాఠశాలలో 156 ఆకారంలో కూర్చున్న విద్యార్థులు

తిరుమలగిరి : తిరుమలగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2025–26 విద్యా సంవత్సరానికి నూతనంగా 156 అడ్మిషన్లు వచ్చినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దామెర శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడారు. బడి బాట కార్యక్రమంలో భాగంగా ఈ నెల 20వ తేదీ నాటికి 156 అడ్మిషన్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందిస్తామని అన్నారు. తమ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను 500లకు పెంచుతామని తెలిపారు.

### అందుబాటులో విత్తనాలు

అర్వపల్లి: మండల పరిధిలోని తిమ్మాపురం పీఏసీఎస్‌లో వివిధ రకాల వరివిత్తనాలు అందుబాటులో ఉన్నాయని, కావాల్సిన రైతులు తీసుకెళ్లాలని పీఏసీఎస్ సీఈఓ ఊర సత్యనారాయణ తెలిపారు. పీఏసీఎస్‌లో ఎంటీయూ 1010, ఎంటీయూ 118, బీపీటీ 5204, ఎంటీయూ 1290, జేజీఎల్ 24423, అంకూర్ 101 రకం వరి విత్తనాలు ఉన్నాయని అవసరమైన రైతులు తీసుకోవాలని కోరారు.

### పాఠ్యపుస్తకాల పంపిణీ

నాగారం : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని మండల విద్యాధికారి వాసం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పీఎంశ్రీ పూలగడ్డ పస్తాల ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం పీఎంశ్రీ పాఠశాలలను అన్ని హంగులతో ఆధునీకరించిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలతో కూడిన గుణాత్మక విద్య అందుతుందని తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వం అందించే ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌పుస్తకాలు, దుస్తులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాల్లోనే చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సునీత, ఉపాధ్యాయులు చక్రధర్, రాజశేఖర్, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు అవగాహన

ఆత్మకూర్ (ఎస్) : సైబర్ నేరాల పట్ల జాగ్రత్తలు, డ్రగ్స్ నిర్మూలనపై ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని ఎస్‌ఐ శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. డ్రగ్స్, సైబర్ నేరాల నియంత్రణ, షీటీమ్స్‌పై శుక్రవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో పోలీసు కళాబృందంతో కలిసి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పాఠశాలలు, కళాశాలల్లో చదువుకునే విద్యార్థులు అందరూ ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సైబర్ మోసాలకు గురికావొద్దని, ఇతరులకు బ్యాంక్ ఖాతా, ఆధార్ కార్డు వివరాలు తెలపవద్దని సూచించారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు వెంటనే ఫిర్యాదు చేయాలని, అలాగే వేధింపులపై 100కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఎవరైనా ఆకతాయిలు ఆడపిల్లలను, మహిళలను వేధింపులకు గురి చేస్తే సూర్యాపేట షీ టీం ఫోన్ నంబర్ 8712686056కు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌ఐ జానకిరాములు, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపల్ రమేష్, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది లింగనాయక్, నాగేష్, కళాబృందం ఇన్‌చార్జ్ యల్లయ్య, సభ్యులు గోపయ్య, నాగార్జున, చారి, క్రిష్ణ, గురులింగం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇళ్ల గ్రౌండింగ్ పూర్తిచేయాలి : కలెక్టర్



మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్

సూర్యాపేట : పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపికైన ఇళ్లకు సంబంధించి గ్రౌండింగ్ పూర్తిచేయాలని కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. శుక్రవారం సూర్యాపేటలోని తన చాంబర్‌లో హౌసింగ్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్లకి సంబంధించి పునాది నిర్మాణం, గోడల నిర్మాణం, స్లాబ్, ఇల్లు పూర్తిగా నిర్మాణం పూర్తి అవ్వగానే నాలుగు దశల్లో హౌసింగ్ ఏఈలు ఫొటో కాప్చర్ చేసి హౌసింగ్ పీడీకి రిపోర్ట్ పంపిస్తే ప్రతి సోమవారం లబ్ధిదారుల అకౌంట్‌లో డబ్బులు జమ అవుతాయన్నారు. ఈ సమావేశంలో హౌసింగ్ పీడీ ధర్మారెడ్డి, హౌసింగ్ డిప్యూటీ డీఈ జబ్బార్, ఏఈలు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ నీటిని వృథా చేయవద్దు



ర్యాలీ నిర్వహిస్తున్న మున్సిపల్ అధికారులు

సూర్యాపేట అర్బన్ : సూర్యాపేట పట్టణ ప్రజలు మిషన్ భగీరథ ద్వారా అందుతున్న తాగునీటిని వృథా చేయకుండా సరైన విధంగా వినియోగించుకోవాలని, రోడ్లపై చెత్త వేయకుండా పరిసరాల పరిశుభ్రత పాటించాలని మున్సిపల్ డీఈ సత్యరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ అన్నారు. 100 రోజుల కార్యాచరణలో భాగంగా శుక్రవారం పట్టణంలోని 18వ వార్డు బలరాం తండాలో అవగాహన సమావేశం నిర్వహించారు. తాగునీటి వృథా జరగకుండా ప్రతి ఇంట్లోని నల్లాలకు మూతలు వేయాలని సూచించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇళ్లలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని అన్నారు. తడి–పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు ఇవ్వాలని తెలి పారు. ఈ మేరకు వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. వీధికుక్కల నుంచి చిన్నపిల్లలను రక్షించాల్సిన అవసరం ఉందని, పెంపుడు కుక్కలకు టీకాలు వేయించి, మెడలో బెల్ట్ పెట్టాలని సూచించారు. ఈ సందర్భంగా నీటి సరఫరా పైప్ ద్వారా తీసిన నీటికి క్లోరినేషన్ టెస్టింగ్ చేపట్టారు. అలాగే నిరుపేద మ హిళలను స్వయం సహాయక సంఘాలుగా ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనలు తీసుకున్నారు. చిరు వ్యాపారులను గుర్తించి వారిని స్ట్రీట్ వెండర్ గ్రూపులుగా తీర్చిదిద్దేలా ప్రోత్సహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మాలోత్ కమల చంద్రు నాయక్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ శివ ప్ర సాద్, వార్డు అధికారి శివాజీ, సయ్యద్ సమ్మి, టీఎంసీ శ్వేత, గుండు నాగరాజు, మహేష్, మెప్మా సిబ్బంది, పారిశుద్ధ్య, నీటి సరఫరా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి



సూర్యాపేట అర్బన్ : మాట్లాడుతున్న ఈశ్వరరావు



మాట్లాడుతున్న నెమ్మాది వెంకటేశ్వర్లు

సూర్యాపేట అర్బన్ : కార్మిక వర్గాన్ని బలిచేస్తూ తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె. ఈశ్వరరావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సీఐటీయూ జిల్లా వర్క్‌షాప్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన మోదీ ప్రభుత్వం ఈ పదకొండు సంవత్సరాల కాలంలో కార్పొరేట్ కంపెనీలకు లాభాలు తెచ్చే పనిలో ఉందన్నారు. జూలై 9న దేశ వ్యాప్తంగా నిర్వహించనున్న సార్వత్రిక సమ్మెలో కార్మిక కర్షక, ప్రభుత్వ రంగ సంస్థలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను, సీఐటీయూ జిల్లా కోశాధికారి కోటగిరి వెంకట్ నారాయణ, సహాయ కార్యదర్శి చెరుకు ఏకలక్ష్మి, రణపంగి కృష్ణ, వి.సాయి కుమార్, అంగన్వాడీ జిల్లా కార్యదర్శి బొలిశెట్టి భాస్కరమ్మ, మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు గీత, సివిల్ సప్లయ్ హమాలీ యూనియన్ అధ్యక్షుడు ఏర్పుల అమ్మయ్య, బచ్చలికూర స్వరాజ్యం, రామ్మూర్తి, ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు నాగేశ్వరరావు, రాంబాబు, రామ్మూర్తి, వెంకటేశ్వర రావు పాల్గొన్నారు.

**అంగన్‌వాడీ టీచర్లను పర్మినెంట్ చేయాలి**

అంగన్‌వాడీ టీచర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం సూర్యాపేట ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్‌వాడీ టీచర్స్‌తో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్‌ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జూలై 9న నిర్వహించే సార్వత్రిక సమ్మెలో అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమావేశంలో అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ జిల్లా కార్యదర్శి బొలిశెట్టి భాస్కరమ్మ, మంజుల, లక్ష్మి, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు రణపంగి కృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ధనియాకుల శ్రీకాంత్, డీవైఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి జె.నర్సింహారావు, సీఐటీయూ జిల్లా నాయకుడు ఎం.వెంకట రెడ్డి పాల్గొన్నారు.

**సూపర్‌వైజర్లను బదిలీ చేయాలి**

సూర్యాపేట : జిల్లాలో రెండు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న అంగన్‌వాడీ సూపర్‌వైజర్లను బదిలీ చేయాలని అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు వెంపటి గురుజీ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన అంగన్‌వాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సూర్యాపేట అర్బన్ పరిధిలోని పేద, ఒంటరి మహిళలు, దళిత టీచర్ల పట్ల సూపర్‌వైజర్లు కఠిన వైఖరిని ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. కొంతమంది సూపర్‌వైజర్లు నెలవారి చిట్టీలు వేస్తూ వారి వద్ద చిట్టీలు కట్టని అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లను చిన్న చిన్న కారణాలను చూపుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. చిన్న కారణాలకు మెమోలు ఇస్తూ, వేతనాలలో కోతలు విధిస్తున్నారని చెప్పారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు టి.నాగలక్ష్మి, తంతెనపల్లి సుజాత, గుండగాని సుజాత, పద్మావతి, జ్యోతి, సావిత్రి, రజిత, భాస్కరమ్మ, లక్ష్మి, లలిత, రమణ, చంద్రకళ, రుద్రమ్మదేవి, లోకేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## రుద్రమ చెరువును రిజర్వాయర్‌గా మారుస్తాం

- ఎమ్మెల్యే మందుల సామేల్



తుంగతుర్తి : వెలుగుపల్లిలోని రుద్రమ చెరువును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

తుంగతుర్తి : రుద్రమ చెరువును రిజర్వాయర్ చేయడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శుక్రవారం వెలుగుపల్లిలోని రుద్రమ చెరువును పరిశీలించి మాట్లాడారు. రుద్రమ్మ చెరువు రిజర్వాయర్‌ను 1.5 టీఎంసీలకు పెంపు, ఎస్సారెస్పీ డీబీఎం – 70 నుంచి 1.5 కిలోమీటర్ కాలువ పొడిగింపు కోసం క్షేత్ర స్థాయిలో సంబంధిత నీటిపారుదల శాఖ డీఈ, అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. రుద్రమ చెరువును తవ్వితే అర టీఎంసీ నీరు నిల్వ ఉండి లక్ష ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. ఈ చెరువు రిజర్వాయర్ పూర్తయితే తాగు, సాగు నీటితోపాటు రాష్ట్రంలో నంబర్ వన్ పర్యాటక ప్రాంతం అవుతుందని తెలిపారు. రుద్రమ చెరువు గుట్టలలో రాణి రుద్రమదేవి తిరిగిన ఆనవాళ్లు ఇప్పటికీ ఉన్నాయని అన్నారు. కాకతీయులు, రెడ్డి రాజులు నిర్మించిన రుద్రమ చెరువును కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. రుద్రమ చెరువు ప్రాంతాన్ని టూరిస్ట్ ప్రాంత కేంద్రంగా చేయాలని టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్‌ని కోరానని తెలిపారు. క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డితో ఎమ్మెల్యే సామేల్, అధికారులు ఫోన్‌లో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, టీపీసీసీ సభ్యుడు గుడిపాటి నరసయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, గోవర్ధన్, నరేష్, దాసరి శ్రీను, రాంబాబు, సృజన్, రామకోటి, తదితరులు పాల్గొన్నారు.

**కళాశాల అభివృద్ధికి కృషి చేస్తా : ఎమ్మెల్యే**



తిరుమలగిరిలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సామేల్

తిరుమలగిరి : ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే మందుల సామేల్ తెలిపారు. శుక్రవారం తిరుమలగిరిలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో కళాశాల అప్‌గ్రేడ్‌పై సంయుక్త సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పాలిటెక్నిక్ కళాశాలను ఇంజనీరింగ్ కళాశాలగా అప్‌గ్రేడ్ చేయాలని సీఎంను కోరుతానని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి అత్యధిక నిధులు కేటాయిస్తుందని అన్నారు. పేద విద్యార్థుల సంక్షేమం కోసం గురుకులాలు ఏర్పాటు చేస్తోందని తెలిపారు. కళాశాలలో విద్యార్థినులకు హాస్టల్ వసతి కల్పించాలని ఎమ్మెల్యేకు పలువురు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సత్తయ్య, పీఏసీఎస్ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్, మండల విద్యాధికారి ఐ.శాంతయ్య, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు వై.నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలు



జిల్లా కేంద్రంలో కేక్ కట్ చేస్తున్న వేణారెడ్డి, తదితరులు

సూర్యాపేట : మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీఎల్పీ మాజీ నేత కుందూరు జానారెడ్డి జన్మదిన వేడుకలను జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యాపేట మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ కేక్‌ను కట్ చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జానారెడ్డిలు రాష్ట్ర రాజకీయాల్లో క్రియాశీలకంగా పనిచేస్తున్నారని, ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు అంజద్‌అలీ, శశిధర్‌రెడ్డి పాల్గొన్నారు.

## అభివృద్ధిలో ముందంజ

తిరుమలగిరి : ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం ప్రపంచంలోనే అభివృద్ధిలో ముందంజలో ఉందని భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ కన్వీనర్ కాప రవికుమార్ తెలిపారు. శుక్రవారం తిరుమలగిరిలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దేశ వ్యాప్తంగా రూ.81 కోట్ల మంది ప్రజలకు గరీబ్ కళ్యాణ్ యోజన ద్వారా ఉచితంగా రేషన్ బియ్యం పంపిణీ చేస్తున్నారని తెలిపారు. ఆయుష్మాన్ భారత్ కింద 55 కోట్ల మంది ప్రజలకు ఉచిత వైద్యం అందుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వై.ధీన్‌దయాళ్, వేల్పుల బంగారి, శ్రీనివాస్‌రెడ్డి, ఇమ్మడి వెంకటేశ్వర్లు, రూపని వెంకన్న, మల్లయ్య పాల్గొన్నారు.